వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం 25 సెప్టెంబరు 2026



## వినాయకుని మంటపము దగ్గర బహుమతుల పంపిణీ

### లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా

మక్తల్ సెప్టెంబర్ 24 వాయిస్ టుడే ప్రతినిధి: నేడు కాళమ్మ వీధి ఆజాద్ నగర్ వినాయక సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు నిర్విఘ్నంగా పూజలు అందుకున్న వినాయకుడి నిమజ్జనోత్సవశీ సందర్భంగా విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలలో గెలుపొందిన వారికి లైన్స్ క్లబ్ కోశాధికారి లైన్ బి అంబదాస్ రావు బహుమతులను స్పాన్సర్ చేశారు. గెలుపొందిన వారికి లైన్స్ క్లబ్ అధ్యక్షులు టి నాగరాజు మరియు కార్యదర్శి ఎస్ రమేష్ రావు గార్లు బహుమతులను పంపిణీ చేశారు. అధ్యక్షుల వారు మాట్లాడుతూ ఇలాంటి సందర్భంలో విద్యార్థులలో భక్తి భావం పెంపొందించడానికి మున్ముందు మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని దానికి తగిన తోడ్పాటు లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో వినాయక అసోసియేషన్ సభ్యులు లయన్స్ క్లబ్ అధ్యక్ష, కోశాధికారులకు శాలువతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## రామవరప్పాడు--ప్రసాదంపాడు జాతీయరహదారి పై వర్షపు నీటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే యార్లగడ్డ

కృష్ణా/ఎన్టీఆర్ జిల్లా(వాయిస్ టుడే): విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు--ప్రసాదంపాడు జాతీయ రహదారిపై వర్షపు నీరు నిలిచిపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రసాదంపాడు హిందూ శ్మశానవాటికకు వెళ్లే మార్గంలోని సంపు వద్ద నీటి సరఫరా మార్గంలో మట్టి పేరుకుపోవడంతో వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే స్పందించి సంపును తెరిచి పూడికతీత పనులు చేపట్టాలని, డ్రైనేజీ మార్గాన్ని శుభ్రం చేసి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు రామవరప్పాడు--ప్రసాదంపాడు ప్రాంతంలో నిలిచిన వర్షపు నీటిని తొలగించేందుకు పూడికతీత పనులు చేపట్టారు. నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



## 5 ఏళ్ల పాటు మండల అభివృద్ధికి సహకరించిన పాలకవర్గానికి ధన్యవాదాలు: ఎంపీపీ అనగాని రవి

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న పాలకవర్గానికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ అనగాని రవి, ఎంపీటీసీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ధుశాలు వాళ్ళు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అనగాని రవి మాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షులుగా ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన వల్లభనేని వంశీ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. మండల పరిషత్తు ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించినట్లు చెప్పారు. ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలలో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఐదేళ్లపాటు అభివృద్ధి పనులకు సహకరించిన తోటి ప్రజాప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పదవి కాలం పూర్తి చేసుకున్న జడ్పిటిసి సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, వైస్ ఎంపీపీ సాతులూరి శివ నాగరాజుకుమారి కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ ఐ ఎం ఎస్‌లో పసి పిల్లల ప్రాణాలు బలి కావడం అత్యంత విషాదకరం

### పసి పిల్లల ప్రాణాలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి!

### బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ డిమాండ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 24 నిర్మల్: ఆదిలాబాద్ ఆర్ ఐ ఎం ఎస్ ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం కారణంగా పసి పిల్లలు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై బహుజన్ సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రాణాలను కాపాడాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలోనే పసి పిల్లల ప్రాణాలు బలి కావడం అత్యంత విషాదకరమని అన్నారు. ఆర్ ఐ ఎం ఎస్ లో అగ్ని ప్రమాదానికి దారితీసిన అసలు కారణాలను ప్రభుత్వం వెంటనే వెలుగులోకి తీసుకురావాలని, ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు, విద్యుత్ వ్యవస్థ, అత్యవసర తరలింపు మార్గాలు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

#### బి ఎస్ పి ప్రధాన డిమాండ్లు

ఆర్ ఐ ఎం ఎస్ అగ్ని ప్రమాదంపై స్వతంత్ర, సమగ్ర విచారణ జరిపించాలి. ప్రమాదానికి కారణమైన భద్రతా లోపాలు లేదా నిర్లక్ష్యం ఏమైనా ఉన్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.

పసి పిల్లల చికిత్స అందించే విభాగాల్లో ఫైర్ సేఫ్టీ వ్యవస్థను తక్షణమే పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలి.

ఆర్ ఐ ఎం ఎస్ లోని విద్యుత్ వ్యవస్థ, ఏసిలు, ఫైర్ అలారాలు, అగ్నిమాపక పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లను నిపుణులతో తనిఖీ చేయించాలి.

మృతుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం, ప్రభుత్వ సహాయం అందించాలి.



ప్రమాదం నుంచి బయటపడిన పసి పిల్లలకు మెరుగైన వైద్యం, ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అందించాలి.

తెలంగాణలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో తక్షణ ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించి, లోపాలను వెంటనే సరిచేయాలి. విచారణ నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచి, ప్రభుత్వం తీసుకున్న చర్యలను స్పష్టంగా వెల్లడించాలి. "పసి పిల్లల ప్రాణాలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకూడదు. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందుంచి, బాధ్యతను నిర్ధారించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలి" అని అడ్వకేట్ జగన్ మోహన్ డిమాండ్ చేశారు.

## వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

### పంచాయతీ సెక్రెటరీ లకు ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశం



కృష్ణా/ఎన్టీఆర్ జిల్లా(వాయిస్ టుడే): తుఫాన్ ప్రభావం తో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గన్నవరం నియోజకవర్గంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. ఈ మేరకు గురువారం పంచాయతీ సెక్రటరీలతో వర్చువల్ విధానంలో అత్యవసర సమీక్ష నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉన్నందున పంచాయతీ సెక్రటరీలు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. నీరు నిలిచే ప్రాంతాలు, దెబ్బతిన్న రహదారులు, మురుగునీటి పారుదల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల భద్రతకే తొలి ప్రాధాన్యమివ్వాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. నియోజకవర్గంలో వర్షాల పరిస్థితిని పంచాయతీ సెక్రెటరీ ల వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు అందించే సమాచారాన్ని వెంటనే పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారీ వర్షాల్లోనూ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సేవలను అభినందించిన ఆయన, వర్షాల ప్రభావం తగ్గే వరకు ఇదే సేవాస్ఫూర్తితో ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.




## పాఠశాల బస్సు డ్రైవర్లదే కీలక బాధ్యత జిల్లా కలెక్టర్. జి.లక్ష్మీశ

కృష్ణా/ఎన్టీఆర్ జిల్లా(వాయిస్ టుడే): పాఠశాల విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో బస్సు డ్రైవర్ల బాధ్యత అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. డ్రైవర్లు నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ, రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బెంజ్‌సర్కిల్‌లోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో జిల్లా రవాణాశాఖ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల బస్సు డ్రైవర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించాలని, డ్రైవింగ్ నైపుణ్యంతో పాటు సహనం, సమయపాలన, మంచి ప్రవర్తన, వాహన నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు శిక్షణ పొందాలని తెలిపారు. విద్యార్థుల భద్రత కోసం పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, రవాణాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి ఎం.పురేంద్ర, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, అధికారులు, సిబ్బంది, పాఠశాల బస్సు, టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.



## గన్నవరంలో వైభవంగా గణేష్ నిమజ్జనాలు

### గన్నవరంలో 28 కేజీల లడ్డును రూ. 1.50 లక్షలకు దక్కించుకున్న మోర్ల వంశీ

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనాలు వైభవంగా జరిగాయి. విజేత టైలర్స్ సెంటర్ లో శ్రీ విఘ్నేశ్వర కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 28వ సంవత్సరం ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద 28 కేజీల లడ్డును వేలం పాటలో గన్నవరం కు చెందిన మెర్ల వంశీ రూ. 1.50 లక్షలకు దక్కించుకున్నారు. రెండువేల మందికి అన్న సమారాధన నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా గణేష్ నవరాత్రి మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో వినాయకుడిని కూర్చోబెట్టి తీన్మార్ డబ్బులు, కోలాటం, మేళ తాళాలతో పలు వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఏలూరు కాలవలో నిమజ్జనం చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జే .మల్లికార్జునరావు, వై ఈశ్వరరావు, ఎం రాంబాబు, జి సుబ్బారావు, బి శేషగిరి.భక్తులు, యువకులు, మహిళలు,తదితరులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా కృష్ణా జిల్లా పురుషుల, మహిళల షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు

కృష్ణా/ఎన్టీఆర్(వాయిస్ టుడే): కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23వ తేదీన ఉదయం 10 గంటలకు ఏకత్వా అంతర్జాతీయ పాఠశాల క్రీడా మైదానంలో పురుషుల, మహిళలు షూటింగ్ బాల్ జిల్లా జట్ల ఎంపికలు ఘనంగా నిర్వహించినట్లు జిల్లా షూటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ తెలిపారు. ఈ ఎంపికలకు ముఖ్య అతిథిగా పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సింధూర అమరనేని పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి జీవితంలో చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యమని క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు, ఇవి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు పునాది రాళ్ళని అన్నారు. శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో ఆటలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.



## పట్టోళ్ల మల్లారెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

జహీరాబాద్ వాయిస్ టుడేసెప్టెంబర్24 : చిన్న ఆమ్రోది గ్రామానికి చెందిన పట్టోళ్ల మల్లారెడ్డి ఈ నెల 25న జన్మదినం జరుపుకుంటున్న సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, ఆప్తులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్లారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అమ్మానాన్నల ప్రేమానురాగాలు, మేనమామల ఆప్యాయత, తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మల ఆశీస్సులతో ఆయన భవిష్యత్తు మరింత ఉజ్వలంగా సాగాలని ఆశీర్వదించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పట్టోళ్ల చెన్నారెడ్డి, పట్టోళ్ల మౌనిక, పట్టోళ్ల అక్షిత్‌రెడ్డితో పాటు మేనమామలు గడ్డం మల్లారెడ్డి--సరిత, గడ్డం నాగిరెడ్డి--లలిత, ఇతర కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఉన్నారు.

## ఎమ్మెల్యే వెంకట్రావు ఆదేశాలతో తుఫాను బాధితులకు సహాయక బృందం ఏర్పాటు

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆదేశాల మేరకు గన్నవరం(మం)కేసరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తుఫాను ప్రభావంతో అత్యవసర సేవలో భాగంగా శానిటేషన్ సిబ్బందిని ముంపుకు గురి అవుతున్న ప్రాంతలలో తక్షణమే చర్యలు తీసుకొనటానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. 24 గంటలు ఈ బృందం సేవలు అందుబాటులో ఉంటాయని పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తెలియచేజేశారు.



## తుఫాన్ని సైతం లెక్కచేయకుండా విధుల్లో కేసరపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, కార్మికులు

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): గత రెండు రోజులగా కురుస్తున్న వర్షాలతో కేసరపల్లి పంచాయతీ పరిధిలోని పలు పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సమస్య పై వెంటనే స్పందించిన కేసరపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ జోరు వర్షశీ ను సైతం లెక్కచేయకుండా విధుల్లో గొడుగు చేత పట్టుకొని విధుల్లోకి దిగి పంచాయతీ కార్మికులు వర్షంలో ఇబ్బందులు పడకుండా అందరికి నూతన రెయిన్ కోట్లు ఉచితంగా అందించి పనుల్లో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా వెంకటనరసింహపురం లో వర్షంలో కార్మికుల వెంబడి ఉండి డ్రైనేజి పూడికతీత పనులు,రోడ్ల మీద నిలిచిపోయిన నీటిని మళ్లించడమే కాకుండా పలు శానిటేషన్ పనులు చేపించటం పై వెంకటనరసింహపురం, కేసరపల్లి ప్రజలు కార్యదర్శి పని తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**